# జనవాహిని

ప్రతిక్షణం ప్రజలపక్షం

సంపుటి: 04 సంచిక 316 బుధవారం 28 ఆగష్టు 2024




## డి.పి.ఎస్ వరంగల్ లో నేత్రదాన అవగాహనా సదస్సు

పెద్ద పెండియాల్ (జనవాహిని న్యూస్ ప్రతినిధి అభిలాష్ చారీ ) :
నేత్రదానం చేయండి %-% మరొకరికి చూపునివ్వండి - డా. జి. ఆర్. భరత్ కుమార్ 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా 3వ రోజు మంగళ వారం పెండ్యాల లోని డి.పి.ఎస్ వరంగల్ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో నేత్రదాన అవగాహనా సదస్సు నిర్వహించారని పాఠశాల చైర్మన్ శ్రీ రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంటు డా. జి.ఆర్ . భరత్ కుమార్ మాట్లాడుతూ, నేత్రదానం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఒక్కరు చేసే నేత్రదానం మరో ఇద్దరికి ప్రపంచాన్ని చూపిస్తుందన్నారు. తర్వాత విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంచి ఉదాహరణలతో సమాధానాలిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డా. ఇన్నా రెడ్డి ప్రసంగిస్తూ, సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న నానుడి యొక్క అంతరార్థాన్ని వివరించారు. కార్యక్రమంలో డా. సి హెచ్ అపర్ణ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.